శివారు కాలనీలకు తాగునీరు

ఇంద్రప్రస్త కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, మార్చి 11: శివారు ప్రాంత కాలనీలకు మంచినీరు అందించేందుకు త్వరలో పైపులైన్లను వేయిస్తామని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి శ్రీఇంద్రప్రస్తకాలనీలో మాతృభూమి ఉత్సవ సమితి, సిటిజన్ డెవలప్‌మెంట్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో 23 కాలనీలకు చెందిన సమస్యలపై సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు. ఆనంద్‌నగర్ నుంచి ఫతుల్లాగూడకు వెళ్లే మార్గంలో రోడ్డు వెడల్పు చేపట్టాలని, వీధి దీపాలు, మంచినీటి పైపులైన్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని, సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థను జనాభాకు అనుగుణంగా పునరుద్ధరించాలని, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కాలనీలవాసులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. మంచినీటి పైపులైన్ల ఏర్పాటు కోసం జలమండలి ఎండీని కలవడం జరిగిందని.. కాలనీలకు అదనపు పైపులైన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. వీధి దీపాల సమస్యతో పాటు యూజీడీ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆనంద్‌నగర్ నుంచి ఫతుల్లాగూడ మార్గంలో రోడ్డు వెడల్పు విషయంలో సంబంధిత అధికారులు, పరిసర ప్రాంత ప్రజలతో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్‌గౌడ్, తూర్పాటి చిరంజీవి, సతీశ్‌యాదవ్, సుర్వి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన స్టాఫ్ నర్స్‌లకు సన్మానం

జూబ్లీహిల్స్, మార్చి 11: నగరంలోని బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. సిబ్బంది అందరూ కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఉద్యోగం పొందిన స్టాఫ్ నర్స్‌లకు సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఠాకూర్, పీహెచ్‌ఎన్‌వీ పద్మశ్రీ, ఏఎన్‌ఎంలు పుష్ప, ప్రమీల, అయేషా, సలోమి, ఆశా కార్యకర్తలతో పాటు సిబ్బంది అన్నపూర్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదు

అంబర్‌పేట, మార్చి 10 : అంబర్‌పేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో పని చేస్తు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ ప్రజావాణిలో సోమవారం డీసీ మారుతి దివాకర్‌కు ఫిర్యాదు చేశారు. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తూ మహిళా కార్పొరేటర్ భర్తలతో లాలూచీ పడుతూ అవినీతికి పాల్పడుతున్నారని, అతనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని చెప్పారు.

గాంధీనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

పాఠశాలలో అదనపు గదులను నిర్మించాలి

సైదాబాద్, మార్చి 11: స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆదేశించారు. సోమవారం సైదాబాద్ డివిజన్ పరిధిలోని మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని డి-క్వార్టర్స్, గాంధీనగర్, ఆస్మాన్‌ఘడ్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో బస్తీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి, మురుగునీటి సమస్యలను పరిష్కరించటానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించటానికి విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించడంతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ జోన్ ఉప విద్యాశాఖ అధికారి తిరునగరి రాధాకృష్ణ, గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతారాణి, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కందుకూరు, మార్చి 11: ధరణి సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ.. ధరణి సమస్యల పరిష్కారం కోసం ఈనెల9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారని.. అందులో వచ్చిన ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్ వల్ల రైతులకు ప్రయోజనం లేదని తెలిపారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కాకపోవడంతో ఎండలో రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. రైతులను ఎందుకు అయోమయానికి గురి చేస్తున్నారని ప్రశ్నించారు. కేవలం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతులను మభ్యపెట్టడానికి నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించాలి.. లేదంటే బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



కందుకూరులో మాట్లాడుతున్న జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి

ఆర్థిక సాయం

కందుకూరు, మార్చి 11: కందుకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1994-1995లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు.. తోటి స్నేహితుడు శ్రీశైలం మృతి చెందడంతో అతడి భార్యకు రూ.50వేల ఆర్థిక సాయం చేశారు. అలనాటి విద్యార్థులు వరలక్ష్మి, సునీత, సంతోష, అంజయ్య, జనార్దన్, సుదర్శన్, లక్ష్మారెడ్డి, వినోద్ కుమార్‌రెడ్డి, యాదగిరి, జంగయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పాతబస్తీలో జెండా ఎగరేస్తాం..

సైదాబాద్, మార్చి 11: హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాదవీలత సోమవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని పూర్ణోదయ కాలనీలోని యాకుత్‌పురా నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి వీరేంద్రబాబును ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలను కలిసి పార్టీ విజయం కోసం పనిచేయాలని కోరారు. పాతనగరంలో మతతత్వ శక్తులకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి బి.వీరేంద్రబాబు తెలిపారు.

హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాదవీలతను సన్మానిస్తున్న నియోజకవర్గం ఇన్‌చార్జి బి.వీరేంద్రబాబు

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధీరజ్‌లాల్, మెన్నె శ్రీనివాస్, రేణుకా ముదిరాజ్, అమర్‌నాథ్ రెడ్డి, శ్వేత, సురేశ్, జమున, సుష్మ, సందీప్‌నగర్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం తొలగించాలి

కందుకూరు, మార్చి 11: ప్రభుత్వ నిధులతో నిర్మించిన శ్మశాన వాటిక శిలాఫలకంపై ఏర్పాటు చేసిన పూర్వీకుల పేర్లను తొలగించాలని అధికారులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.12.60లక్షలతో పాటు గ్రామ పంచాయతీ నిధులు రూ.3.82లక్షలు, మరో ప్రైవేట్ వ్యక్తి వద్ద తీసుకొచ్చిన రూ.3లక్షలతో ప్రభుత్వ శ్మశాన వాటికను నిర్మించారని.. శ్మశాన వాటిక శిలాఫలకంపై మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి తాత నానమ్మలు వెంకటమ్మ, ఎల్లారెడ్డి పేర్లు రాశారని.. ప్రభుత్వ నిధులతో నిర్మించిన శ్మశాన వాటికపై ప్రైవేట్ వ్యక్తుల పేర్లు ఎలా పెడుతారని మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తల్లోజు మాధవాచారి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ రెహమాన్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణమే శిలఫలకాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.



సూపరింటెండెంట్ రెహమాన్‌కు ఫిర్యాదు చేస్తున్న ప్రకాశ్‌రెడ్డి, మాధవాచారి

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గాయత్రినగర్ కాలనీవాసులు

దశలవారీగా సమస్యలు పరిష్కారం

హయత్‌నగర్, మార్చి 11: డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి హామీనిచ్చారు. సోమవారం హయత్‌నగర్ డివిజన్‌లోని శివశక్తినగర్, గాయత్రినగర్, వసంత్‌నగర్ కాలనీల్లో, యశోద ఎన్‌క్లేవ్‌లో జరుగుతున్న పార్కు ప్రహరీ నిర్మాణ పనులను మున్సిపల్ డీఈ దామోదర్‌తో కలిసి కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివశక్తినగర్‌లో పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు సదుపాయం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గాయత్రినగర్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్లు ఏర్పాటు వంటివి దశలవారీగా చేపడుతామని తెలిపారు. వసంత్‌నగర్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎండబ్ల్యూ అండ్‌ఎస్‌బీ మేనేజర్ రాజు, సూపర్‌వైజర్ బాలు నాయక్, కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు గంగని శ్రీను, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జాల వెంకట్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

నూతన నియామకం

మన్సూరాబాద్, మార్చి 11: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాల వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఉత్తర్వులను జారీ చేసి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాల వెంకట్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి, సంక్షేమానికి చేయూతనందిస్తా..

● ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మార్చి 11: నియోజకవర్గ సంక్షేమానికిచేయూతనందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాలనీల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకువస్తామన్నారు. నాచారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో కోటి 14 లక్షల రూపాయలతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. నాచారం వార్డు కార్యాలయంపై అంతస్తు నిర్మాణం రూ.54లక్షలతో పనులు, భూగర్భ డ్రైనేజీ పనులను రూ.60లక్షలతో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల మండలి జీఎం సంతోష్‌కుమార్, డీజీఎం సతీష్, కాప్రా సర్కిల్ ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ లింగారావు, నేత లు సాయిజెన్ శేఖర్, మల్లికార్జున్‌గౌడ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ..

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో 134 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ వాణి రెడ్డి, కార్పొరేటర్లు గీతాప్రవీణ్ ముదిరాజ్, శాంతిసాయిజెన్ శేఖర్,దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, చేతన హరీశ్, శ్రీవాణి, నేతలు పాల్గొన్నారు.

మహిళల పోరాటం స్ఫూర్తిదాయకం

సైదాబాద్, మార్చి 11: సమాజంలో మహిళలు పోరాడి సాధించిన విజయాలు, పురోగతిని చాటుకోవటం ద్వారానే మహిళల్లో మరింత చైతన్యం కలుగుతుందని ప్రముఖ నాట్య కళాకారిణి డాక్టర్ సురభి శారద లక్ష్మి తెలిపారు. సైదాబాద్ లక్ష్మినగర్‌లోని వేంకటేశ్వరాలయ మందిరం ఆవరణలో వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్, హ్యాపీ ఫ్రెండ్స్ సర్కిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. సమానత్వం కోసం జరుగుతున్న పోరాటాలను, ప్రపంచవ్యాప్తంగా నిరంతర న్యాయవాద చర్యల యొక్క అవసరాలు కూడా దేశవ్యాప్తంగా విజయవంతం అవుతున్నాయని తెలిపారు. వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ విజయాలను గుర్తించే దినం ప్రపంచ మహిళా దినోత్సవమని తెలిపారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబర్చిన పలువురు మహిళలకు బిరుదులను ప్రదానం చేశారు. నాట్యరంగంలో ఝాన్సీ రామ్‌కు నాట్య విశిష్ట, సాహితి రంగంలో నామని సుజన దేవికి సాహిత్య సౌగంధి, యాంకరింగ్ రంగంలో మీనాకుమారికి మెలోడీ క్వీన్, బాల నాట్య కళాకారిణులు బాలికల శ్రేణిలో నందితకు సమ్మోహన కృష్ణకు నాట్య చతుర బిరుదులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్యకళాకారిణి రాజనాల శ్రీదేవి, రమణి, నిధి, వై.కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బిరుదులతో సన్మానించిన కళాకారులతో వైఎస్ఆర్ మూర్తి తదితరులు

మహిళా సాధికారిత బాల్యం నుంచే జరుగాలి..

కాచిగూడ,మార్చి 11: మహిళా సాధికారిత బాల్యం నుంచే జరుగాలని హిమయత్‌నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జీవిఆర్ కరాటే ఆకాడమిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మహాలక్ష్మి హాజరై మాట్లాడుతూ మహిళందరు ఒకే తాటిపై ఉంటూ హక్కులు సాధించుకోవాలని, మహిళాలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ సెంట్రల్‌జైల్ హైదరాబాద్ జైలర్ ఎం.జ్యోతి, హైకోర్టు న్యాయవాధి స్నేహ బోగ్లో, కాచిగూడ అడ్మిన్ ఎస్సై మేఘన, డాక్టర తార రాపర్తి, జీవిఆర్ కరాటే ఆకాడమి అసిస్టెంట్ డైరెక్టర్ అమృతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం..

ఎల్బీనగర్, మార్చి 11: లింగోజిగూడ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత, ఎల్బీనగర్ ఉప కమిషనర్ జకియ సుల్తానా, సరూర్‌నగర్ పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ అర్చన, సరూర్‌నగర్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌజ్ అధికారి సురేఖ, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు గంగాపురం పద్మాగౌడ్ తదితరులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గడ్డిఅన్నారం రెడ్డి బ్రదర్స్ అధినేత డి.ప్రకాశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మహిళా అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా శక్తి గొప్పదని, అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళా అధికారులు మాట్లాడుతూ.. మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందుకు అనుగుణంగా తమ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా మెలుగుతూ మన్నన పొందుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు కందికంటి శ్రీధర్ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, జాజుల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగోజిగూడ గౌడ సంఘం ఆధ్వర్యంలో మహిళా అధికారిని సన్మానిస్తున్న దృశ్యం

లక్ష్యం దిశగా అడుగులు వేయాలి..

సైదాబాద్, మార్చి 11: దళిత మహిళా సంఘం, సేఫ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం శంకేశ్వరబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ హరికాంత్, ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ లక్ష్యంవైపు అడుగులు వేస్తూ, వాటిని చేరుకునే విధంగా ప్రయత్నాలు చేయాలన్నారు. మహిళలు ప్రతి రంగంలో ఉన్నత స్థాయికి చేరుకుంటూ సమాజంలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తమ ఇష్టమైన రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 6,7,8,9,10 తరగతులకు చెందిన విద్యార్థునులకు శానిటరీ నాప్కిన్స్ అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్ ఫౌండేషన్ సభ్యులు పావని, శ్రీను, చందర్, అల్లాస్, అనూష, మీనాక్షి, రుబీన తదితరులు పాల్గొన్నారు.

శంకేశ్వరబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న డాక్టర్ హరికాంత్, ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి తదితరులు

వాకర్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ దిల్‌సుఖ్‌నగర్ కార్యవర్గం

ఆర్కేపురం, మార్చి 11: నడక ఆరోగ్యానికి ఎంతో మంచిదని, ప్రతి ఒక్కరూ నడుస్తూ తోటి వారిని నడిపించాలని వాకర్స్ ఇంటర్నేషనల్ 301 గవర్నర్ శ్రీనివాస్‌చారి తెలిపారు. వాకర్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ దిల్‌సుఖ్‌నగర్ కార్యక్రమం సరూర్‌నగర్ డివిజన్ హుడా కాంప్లెక్స్‌లోని సీనియర్ సిటిజన్స్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా దాచేపల్లి శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శిగా చోలేటి ఆనంద్, కోశాధికారిగా నరసింహను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ బాధ్యులు శివ ప్రసాద్, చక్రపాణి, లింగ ప్రకాశ్, మాధవరావు, సంపత్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, గౌరీ శంకర్, శ్రీనివాస్‌చారి, మురళీకృష్ణ, వాకర్స్ క్లబ్ ఆఫ్ గ్రేటర్ దిల్‌సుఖ్‌నగర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Vipin Ramesh Gulabani** is the owners of Land admeasuring 24 Guntas, in Survey No. 4/UU1/1/2, 4/U2/1/2, 4/U2/2, Situated at Damergidda Village, Chevella Mandal, Ranga Reddy District who acquired the same vide Registered sale deed no. 4959/2023 dated 14-09-2023. The original link document Registered sale deed no. 5529/2006 dated 17-04-2006 and 17353/2019 dated 26-09-2019 are lost. Whosoever has found the above mentioned original documents and whoever has got any claims or rights over the above mentioned property. Please contact J.Sivanesan, Advocate, Contact No. 9393099915 within 10 days from date of publication of this notice.

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT AND SESSIONS JUDGE : R.R.DIST. AT L.B.NAGAR

O.S. No. 590 of 2023

Between:
Mr. Rathlavath Krishna & Anr. ...Plaintiffs
AND
Mr. Rathlavath Tulcha & Ors.
... Defendants

To,
1. Mr. Kevla, R/o. Kalamcheruvu Thanda, Maheshwaram Mandal, Ranga Reddy District-509325. D-18
2. Mr.V.Reddy,R/o.Kalamcheruvu Thanda, Maheshwaram Mandal, Ranga Reddy District-509325. ...D-19
3. Ms. Hasly, D/o.Kevla, R/o. Kalamcheru Thanda, Maheshwaram Mandal, Ranga Reddy District-509325. ...D-20
4. Mr. K.Lingya, R/o. H.No.1-34, Ramchandarguda, Maheshwaram Mandal, Ranga Reddy District-509325. ...D-29
5. Mr. Mood Laxman, S/o. Late Mansingya, R/o.Ashok Nagar, Hyderabad, T.S. 500020. ...D-43
6. Mr. Keva, R/o. Ramchandaraguda, Maheshwaram Mandal, Ranga Reddy District-509325 T.S. ...D-44
7. Mr. R. Issa, S/o. Keva, R/o. Ramchandaraguda, Maheshwaram Mandal, Ranga Reddy District-509325 T.S. ...D-45

Whereas the Plaintiff has made the above entitled suit being filed vide O.S. No. 590 of 2023 against the Defendants to this Court, you are hereby directed to appear in this Court in person or by a pleader on the 04th day of April, 2024 at 10.30 a.m., failing which the application will be heard and decided exparte.

By order of the Court

Sd/- AHMED EHTESHAM KAWKAB, MBA, LL.M
Advocate
C/o. BRAINSTROM LEGAL ADVOCATES
A1, Banjara Saman, # 8-2-701/2/2,
Rd. No. 12, Banjara Hills, Hyderabad-34
Contact No. +91-9949452405